# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అర్హత ఉన్న చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు

446 కోట్ల 54 లక్షలతో 58 వేల 896 మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి

ప్రాథమికంగా 13 వేల 638 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,12 వేల 705 నూతన రేషన్ కార్డులు జారీ

116 కోట్ల 74 లక్షల రుణాలు పంపిణీ - 54 కోట్ల 93 లక్షల ఖర్చుతో లక్షా 30 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా

11 కోట్ల 29 లక్షల సబ్సిడితో 3 లక్షల 80 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా - విద్యా,వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ

పెద్దపల్లి,జనవరి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ ముందుకు సాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.



**అర్హులైన చివరి లబ్ధి దారుడికి ప్రతీ సంక్షేమ పథకం అమలవుతుంది**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని,అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమల వుతుందని,ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని,26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొను గోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని,భారీ వర్షల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమి కి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని,కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు.గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు,12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద మన జిల్లాలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని,ఇప్పటివరకు రెండు కోట్ల 40 లక్షలకు పైగా జీరో టికెట్లను జారీ చేశామని తెలిపారు.11 కోట్ల 29 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 3 లక్షల 80 వేల 717 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసిందని అన్నారు.గృహాజ్యోతి పథకం క్రింద జిల్లాలో 54 కోట్ల 93 లక్షల సబ్సిడినీ ప్రభుత్వం భరించి లక్ష 30 వేల 273 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని,ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి కొత్తగా 122 కంటి శస్త్ర చికిత్సలు,744 డెంటల్ చికిత్సలు, 603 ఆర్థోపెడిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించామని, మాతా శిశు ఆసుపత్రిలో నూతనంగా డిఈఐ కేంద్రం ఏర్పాటు చేసి 21 మంది పిల్లలకు గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించడం జరిగిందని,20 పడకలతో పిల్లల కోసం ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని,ప్రత్యేకంగా 5 ఫోటో థెరపీ యూనిట్లు,5 వార్మర్లను ఏర్పాటు చేసి నవ జాత శిశువులలో వచ్చే ఆరోగ్య సమస్యలకు చికిత్స అందిస్తున్నామని,ఎంసిహెచ్ పెద్దపల్లిలో నార్మల్ స్కానింగ్ తో పాటు టిఫ్ఫా స్కానింగ్ సేవలను అందుబాటులో పెట్టామని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15 కోట్ల 54 లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు.జిల్లాలో డిఎస్సీ 2024 ను విజయవంతంగా నిర్వహించుకొని 78 మందికి నియామక పత్రాలు అందించామని అన్నారు.పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక బస్సు డిపో ను ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది. పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రాంగణంలోని భూమి ఆర్టీసీ కు అప్పగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

జిల్లాలో 610 కోట్ల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ద్వారా ప్రజలకు మౌలిక వసతుల కల్పన దిశాగా అనేక ప్రతిష్టాత్మకమైన పనులు చేపట్టామని అన్నారు. అమృత్ 2.0 క్రింద రామగుండం కార్పోరేషన్ పరిధిలో దాదాపు 312 కోట్లు ఖర్చు చేస్తూ సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను,టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల క్రింద 144 కోట్లు ఖర్చు చేస్తు అవసరమైన సిసి రోడ్లు,సిసి డ్రైన్లు,సెంట్రల్ లైటింగ్,మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు.టి.జి-ఐపాస్ క్రింద ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్దపల్లి జిల్లాలో 317 కోట్ల 56లక్షల పెట్టుబడితో 817మందికి ఉపాధి అవకాశాలు కల్పించే 62 వ్యాపారాలకు అనుమతులు ఇచ్చామని,ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద జిల్లాలో కోటి 21 లక్షల సబ్సీడితో 28 యూనిట్లు స్థాపించడం జరిగిందని,టి-ఐడియా,టి-ప్రైడ్ పెద్దపల్లిలో స్థాపించబడిన 33 సేవా,తయారీ రంగ పరిశ్రమలకు 36 కోట్ల 15 లక్షల సబ్సీడి మంజూరు చేశామని అన్నారు.అనంతరం ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

**116 కోట్ల 74 లక్షల రుణాలు పంపిణీ**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల11లక్షల 50 వేల రూపాయలు,మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62 లక్షల 50వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్,జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.మంజుల,డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ,డి.వేణు,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,పోలీస్,వివిధ శాఖల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన ఏఎంసీ చైర్మన్




మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం) కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం - 2025 సందర్భంగా ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక అయిన సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. వారితో పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,బైండ్ల శ్రీకాంత్,భువన్ కుమార్,సమీర్ సర్కార్,జీదుల శ్రీలోక్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ ని సన్మానించిన ఎస్ ఐ పోలీస్ సిబ్బంది



మెట్ పల్లి ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం)35 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు అవిశ్రాంతంగా సేవలందించిన మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం 2025 సందర్భంగా ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక చేయగా, ఆదివారం మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్, సిఐ ఆఫీస్ సిబ్బంది తదితరులు నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.నిరంజన్ రెడ్డి అవిశ్రాంత సేవలు, కర్తవ్య నిష్ఠకు ఈ అవార్డు నిదర్శనం అని, పోలీస్ శాఖలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించడం మెట్పల్లి ప్రజలందరికీ గర్వకారణం అని కొనియాడారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు లభించడం నా కెరీర్‌లో ఒక మైలురాయని, ఈ అవార్డు నాకు ప్రేరణగా ఉంటుందన్నారు.పోలీస్ శాఖకు మరింత కృషి చేయాలనే స్ఫూర్తిని ఇస్తుందన్నారు. ఎస్ ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సి ఐ నిరంజన్ రెడ్డి మాకు ఆదర్శమని, అవిశ్రాంత కృషికి ఈ అవార్డు నిదర్శనం అని పేర్కొన్నారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎండపల్లి, జనవరి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుల్లకోట నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ఎండవల్లి ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు గుండేటి రామచంద్రం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు విద్యార్థు లు సాంస్కృతిక కార్యక్రమాల లో ఉత్సాహంగా పాల్గొన్నారు గత సంవత్సరం 10వ తరగతి చదివి ఉత్తమ గ్రేడ్ సాధించిన నలుగురు విద్యార్థుల కు ఇదే పాఠశాలలో చదువుకొని టీచర్ గా ఎదిగిన బర్ల అంజయ్య వారి తల్లిదండ్రుల పేరుపై ఐదువేల రూపాయలు, మెమొంటోలను బహుకరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించి న ఆటల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇచ్చే బహుమతుల కు గాను ఐదువేల రూపాయలను దాత ఒజ్జ మహేష్ అందించారు. మిఠాయిల కొరకై ముదిగంటి వెంకటరమణ రెడ్డి మూడు వేల రూపాయలు, ఉపాధ్యాయురాలు సుధారాణి విద్యార్థులందరికీ బిస్కెట్లు అందించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు సత్యనారాయణ,సతీష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, యువకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మునీందర్, రాజ్యలక్ష్మి, నరసింహ చారి, శనిగరపు రవి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్ సరస్వతి, శారద, ప్రసన్న దీపిక, వెంకటేశ్వర్లు , జ్యోతి ,సుధారాణి, భూమేశ్, ప్రవీణ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### - ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం)మనిషి రక్తంలోని ప్రతి కణం వ్యక్తి ప్రాణాన్ని కాపాడుతుందనిహా రక్త దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగ సాగర్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని దుబ్బవాడలో ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.ఆల్ హూధ వెల్ఫర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని యువత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పట్టణంలో చాలా మంది మైనర్లు, యువకులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని త్వరలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులను ఆల్ హూధ ఫౌండేషన్ అధ్యక్షుడు మహమ్మద్ షాదుల్లా (గుల్లు) ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి, కౌన్సిలర్ ఒజ్జేల బుచ్చి రెడ్డి, డాక్టర్ లు ఆనంద్ బాబు, జాకబ్ కిరణ్, వెంకట్ రెడ్డి, సాయి కృష్ణ, విద్యాసాగర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ డాక్టర్ రజనీకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాగర్ పటేల్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అద్యక్షుడు ఆగ సురేష్, స్వచ్ఛంద రక్త దాత ఏనుగందుల ఉదయ్, యాసిన్, ఆల్ హూధ యూత్ అద్యక్షుడు అలీమ్, ఫౌండేషన్ సభ్యులు శాజీబ్, ఇర్ఫాన్, అజహర్, సమీయొద్దిన్, ఇక్కు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - పిల్లలకు పుస్తకాలు మిఠాయి పంపిణీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోర్గం రాజు



ఇబ్రహీంపట్నం జనవరి 26 (ప్రజా కలం ప్రతినిధి )

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము ఇబ్రహీంపట్నం నందు బోరిగం రాజు, అధ్యక్షులు మార్కెట్ కమిటీ కార్యాలయం నందు జాతీయ పతాక ఆవిష్కరణ గావించడమైనది. తదుపరి విద్యార్థినీలకు పుస్తకాలు మిఠాయిలు పంపిణీ చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ బోరిగం రాజు అధ్యక్షులు వ్యవసాయం మార్కెట్ కమిటీ ఇబ్రహీంపట్నం. ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, సభ్యులు బాదనకుర్తి భూమన్న, బొల్లవేనా శంకర్, గుమ్మల రమేష్, ఊటూరి ప్రదీప్ కుమార్, తిప్పిరి అశోక్, రాగుల గణేష్,సింగిల్ విండో అధ్యక్షులు బద్దం గోపి, నాయకులు, సుగుణాకర్ రావు, నేమూరి సత్యనారాయణ, జిల్లాల పవన్, జెడి సుమన్, అబ్బడి రాజారెడ్డి, ఎలేటి చిన్నారెడ్డి, నాంపల్లి రమేష్, గూడా రమేష్ రెడ్డి, రామ్ రెడ్డి, కొడిమ్యాల దీపక్ రాజ్, పిట్టల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ పతాకం



రుద్రంగి, జనవరి 26, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో 76వ ఘనతంత్ర దినోత్సవం సందర్భముగా వాడవాడల జాతీయ పతాకం రెపరెలాడింది. ప్రెస్ క్లబ్ వద్ద అద్యక్షుడు గసికంటి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యలయంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ కన్నెరాం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, బీజేపి పార్టీ కార్యాలయంలో ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, కేరళ గ్లోబల్ హైస్కూల్లో కరస్పాండెంట్ బాబు నంబీయర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, నారాయణ టెక్నో స్కూల్లో చెర్మెన్ అంబటి శ్రీనివాస్, ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా సంబందిత అధికారులు, కుల సంఘాలలో అధ్యక్షులు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. స్కూల్ విద్యార్థులు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటీసి గజ్జెల వసంత మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బషీర్



ఎండపల్లి, పెగడపల్లి జనవరి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మాజీ జెడ్ పి టీ సి సభ్యురాలు గజ్జెల వసంత నిన్న అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్గటూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ బషీర్ ఆదివారం రోజున వారి స్వ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వసంత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ అభి తోడేటి బాలింగ్ గౌడ్ మంతెన నర్సయ్య, దేవి రవీందర్ అనిల్ అశోక్ సత్యం తిరుపతి ప్రశాంత్ రఘు పోషయ్య మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో జెండా ఎగరవేసిన మెజిస్ట్రేట్





మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం)76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్పల్లి కోర్టు కాంప్లెక్స్ లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీ నాగేశ్వరరావు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఇటీవల క్రీడా పోటీ నిర్వహించగా విజేతలుగా నిలిచిన న్యాయవాదులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు హక్కులతో పాటు సక్రమంగా బాధ్యతలు నిర్వహించాలని జూనియర్ న్యాయవాదులు ప్రతిరోజు కోర్టుకు రావాలని, ప్రాక్టీస్ పెంచుకోవాలని క్రమశిక్షణతో మెదిలి న్యాయవాద వృత్తికి ప్రజల్లో గౌరవం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, సెక్రెటరీ వేణు, ఏ జి పి హఫీజ్ లతోపాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసు సేవలకు ప్రశంసా

### - ఎంపికైన జగిత్యాల రూరల్ సీఐ, గొల్లపెల్లి ఎస్సైలు



జగిత్యాల జనవరి 26 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

జగిత్యాల జిల్లాలో ఉత్తమ సేవలంధించిన అధికారులు, ఉద్యోగులకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రశంషా పత్రాలు అందించారు. పోలీస్ విభాగంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, జగిత్యాల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో(డీఎస్పీ) విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు, జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ఎంఓ విజయ్ కుమార్ రెడ్డి, డీ ఆర్ డీ ఏ శాఖలో పనిచేస్తున్న శ్రావణ్ కుమార్,డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న కనుకయ్య కొండయ్య తో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు తదితరులు కలెక్టర్ ప్రశంషా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవలంధించి ప్రశంషా పత్రాలు అందుకున్న అధికారులు, ఉద్యోగులకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అదనపు కలెక్టర్లు లత, గౌతమ్ రెడ్డి,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లైసెన్స్ హెూల్డర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం) పట్టణంలో మెట్ పల్లి మున్సిపల్ లైసెన్స్ హెూల్డర్స్ ఆధ్వర్యంలో ఘనంగా 76గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శశికుమార్, కార్యవర్గ సభ్యులు గుంటుక గౌతమ్ అశోక్ చావ్లా ,శ్యామ్ సుందర్, , ఇర్ఫాన్, సాజిద్, మొహిద్,సాయి కిరణ్ , సంకీర్త్, వంశీ,ప్రసన్న, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల చైతన్యం కోసమే పూలే అంబేద్కర్ జ్ఞానమాల

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



8 ఇంక్లైన్ కాలనీ,జనవరి 26: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)బహుజన అణగారిన వర్గాల చైతన్యం కోసమే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు అన్నారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్ అధ్యక్షతన,8 ఇంక్లైన్,కాలనీలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు,ఎస్సీ ఎస్టీ బీసీలను అనగారిన వర్గాలను సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా సాంస్కృతికంగా రాజకీయంగా చైతన్యవంతం చేయడం కోసమే పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం అన్నారు, భారత రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే తోపాటు మహనీయుల ఆలోచన విధానాన్ని జిల్లాలోని అన్ని మండలాలు పట్టణాలలో తీసుకువెళ్లేందుకు నిరంతరం కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు,కలిసివచ్చే దళిత సంఘాలతో పాటు బీసీ అణగారిన వర్గాలను కూడ కలుపుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాలంకూస్ అధ్యక్షతన జరిగిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఇరుగురాల కిష్టయ్య,పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం కో కన్వీనర్ బొచ్చు శంకర్,బైరం సదానందం,కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్,సింగరేణి,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,ఏ,ఎల్ పి ఫిట్ సెక్రటరీ మహంకాళి శంకర్ దయాల్ శర్మ,ప్రజా కళాకారుడు ఇనుముల రాజమౌళి,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్ పూర్ మండల అధ్యక్షులు,అంబటి కనకయ్య సీనియర్ నాయకులు పోను గంటి రాజనర్సు,దాసరి రామస్వామి, నల్లూరి రామ్మూర్తి,జూల మోహన్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 8 ఇంక్లైన్ కాలనీ నాయకులు బూడిద సంపత్,మేకల సురేష్,జె రాజు,రవివర్మ,తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





జగిత్యాల జనవరి 26(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలల్లో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందిరాభవన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఎగురావేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఉత్తమ సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే ఫిష్ మొబైల్ 10 లక్షల గల వాహనాన్ని పంపిణీ చేశారు. అర్హత గల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 64, కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అయన తిలకించి వివరాలను తెలుసుకున్నారు. 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం తో గౌరవ వందనం తెలియజేసి. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పాత్రికేయులతో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. గణతంత్ర వేడుకల్లో ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతి,ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు, బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం) మెట్‌పల్లి ప్రింట్ మీడియా (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐ జే యూ) ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆగ సురేష్ మూడు రంగుల జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్, కోశాధికారి మక్సుద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు సోహెల్, సాజీత్ పాషా, రఫీ ఉల్లా,మహేందర్,గణేష్,పింజారి శివ కుమార్, సమీయొద్దీన్ కుర్ర రాజేందర్,హౌతదితరులు పాల్గొన్నారు.

## సీఐ నిరంజన్ రెడ్డికి సన్మానం




మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం)కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ని ఆదివారం మార్కజి ఇంతేజామి కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు అక్తర్ జానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ముకీం, అబ్దుల్ హఫీజ్, రైసుద్దీన్, ఖాలీద్, నదీం, తోఫిక్.హకీమ్ లు ఉన్నారు.

# చివరి లబ్ధిదారుడి వరకు ప్రతీ పథకాన్ని అమలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - నూతన పథకాల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్..ఎమ్మెల్యే





పెద్దపల్లి,జనవరి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వం ప్రారంభించిన 4 నూతన పథకాలను క్రమ పద్ధతిలో చివరి లబ్ధిదారుడి వరకు అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామాలలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 4 నూతన పథకాలకు ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను ఎంపిక చేసి,సదురు వివరాలను పారదర్శకంగా గ్రామ సభలో ప్రవేశపెట్టి ఆమోదించుకొని అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రవేశపెట్టిన ప్రాథమిక జాబితా పై వచ్చిన అభ్యంతరాలను మరోసారి విచారించి అర్హత ఉంటేనే అమలు చేస్తామని,అదే సమయంలో పథకాలు రాలేదని అందిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలను లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఎటువంటి పరిమితి లేకుండా రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. కాట్నపల్లి గ్రామంలో 650 రైతులకు దాదాపు 50 లక్షల వరకు రైతులకు సాయం అందుతుందని అన్నారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీలు 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీలను 50 మందిని గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తున్నామని అన్నారు. కాట్నపల్లి గ్రామాలలో 176 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని,అర్హులకు రేషన్ కార్డులు వస్తాయని,4 పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఎంపిక కాని పక్షంలో ఎటువంటి ఆందోళన చెందకుండా మండలం ఎంపీడీవోకు దరఖాస్తు చేస్తే మరొకసారి పరిశీలించి తప్పనిసరిగా పథకం అమలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

**శివపల్లి గ్రామంలో 213 మందికి ఇండ్లు మంజూరు**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించామని,గత పది సంవత్సరాలలో ఒక ఇండ్లు కూడా శివపల్లి గ్రామానికి ఇవ్వలేదని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శివపల్లి గ్రామంలో నేడు 213 మందికి ఇండ్ల మంజూరు చేశామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కొంత ఆలస్యమైనప్పటికీ నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని,ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని,శివపల్లి గ్రామంలో 73 కుటుంబాలను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు,ఎంపీడీవోలు,మండల ప్రత్యేక అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు అందరికి సంక్షేమ పథకాలు

### - లబ్ధి దారులకు రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇళ్లు రైతు ఆత్మీయ భరోసా ప్రొసీడింగ్స్ పత్రాలు పంపిణీ

మల్లాపూర్ జనవరి 26 ( ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏల్లల జలపతి రెడ్డి ముఖ్య అతిధి గా హాజరు అయ్యి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు 42,రైతు ఆత్మీయ భరోసా 19, నూతన రేషన్ కార్డుల ,97 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని కోరారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని రానివారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏల్లల జలపతి రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. పదేళ్లు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం లోనే చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ శశి కుమార్ రెడ్డి, ఎమ్మార్వో ఎం. వీర్ సింగ్, వ్యవసాయ అధికారిని లావణ్య, ఏంపివో జగదీష్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం రాధా సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్న రెడ్డి, మామిడి రాజా శేఖర్ రెడ్డి, నిగ రవి, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, జవిడి రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఉత్తమ సేవలకు గుర్తింపు

### -జిల్లా కలెక్టర్,డీసీపీ చేతుల మీదుగా సీఐ, ఎస్సై లకు ప్రశంసా పత్రం అందజేత



పెద్దపల్లి,జనవరి26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజా రక్షణ,విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై బుద్దె మల్లేష్ ల ఉత్తమ సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంస పత్రం లభించింది.అదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణంలో గల పరేడ్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డీసీపీ చేతన చేతుల మీదుగా సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై బుద్దె మల్లేష్ ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా సీఐ,ఎస్సై మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించిన ఉన్నత అధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ,ఎస్సై కి పలువురు అధికారులు,బంధువులు,స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

### మోదీ నాయకత్వంలో విశ్వవేదికపై

## త్రివర్ణపతాక రెపరెపలు

### - అన్నివర్గాలకు సమాన న్యాయమే ధ్యేయం
### - గణతంత్ర వేడుకల్లో బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల




పెద్దపల్లి,జనవరి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సబ్ కా సాత్ సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్ పేరుతో భారత ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు అందేలా చూడటమే తమ ధ్యేయమని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు.76వ గణత్రంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.అనంతరం గుజ్జుల మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడం గొప్ప విషయమన్నారు.రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన చొరవ ప్రతీ భారతీయుడి అభివృద్ధికి దోహద పడుతోందన్నారు.దేశంలో వివిధ మతాలు,భిన్న ఆచారాలు,విభిన్న విశ్వాసాలు,ప్రత్యేక అభిప్రాయాలు ఉన్నప్పటికీ దేశం విషయం వచ్చేసరికి భారతీయులు ఒక్కటి కావడం స్వాగతించదగ్గ పరిణామమన్నారు.ఇదే స్ఫూర్తి కొనసాగాలని,భవిశ్యత్ తరాలకు దేశంపట్ల భక్తిని కలిగించేలా ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి గుజ్జుల నివాళు లర్పించారు.ఈ వేడుకల్లో బీజేపీ నాయకులు పల్లె సదానందం, శిలివేరు ఓదెలు,ఠాకూర్ రాంసింగ్,పర్శ సమ్మయ్య,వెల్లంపల్లి శ్రీనివాస్,జంగ చక్రధర రెడ్డి,అక్కెపల్లి క్రాంతి,యెల్లంకి ప్రకాష్,బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్,తూడి రవీందర్,మోర మనోహర్, మొలుగూరి రాజవీరు,శాతరాజు రమేష్,ఎండి ఫహీం, కొమిరిశెట్టి రమేష్,రాపర్తి గోపి,మంథెన క్రిష్ణ,పెండ్యాల కుమార్,శ్రీనివాస్ గౌడ్,ముస్త్యాల సంతోష్,జిట్టి రాజు, కాసనగొట్టు విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు

### -జిల్లా కలెక్టర్,డీసీపీ చేతుల మీదుగా ఏసీపీ కృష్ణ యాదవ్ కు ప్రశంసా పత్రం అందజేత

పెద్దపల్లి,జనవరి26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) శాంతియుత వాతావరణాన్ని కాపాడటంలో,నేరాల నిరోధంలో మరియు ప్రజా రక్షణ,విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ ఉత్తమ సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంస పత్రం లభించింది.అదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణంలో గల పరేడ్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,డీసీపీ చేతన చేతుల మీదుగా ఏసీపీ జ.కృష్ణ యాదవ్ ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించిన ఉన్నత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ యాదవ్ కు పలువురు అధికారులు,బంధువులు, స్నేహితులు,శుభాకాంక్షలు తెలిపారు.



## నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరి పత్రాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



ఎండపల్లి, జనవరి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారంపల్లి గ్రామం లో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నాలుగు పథకాలను జిల్లా ఆర్డీవో మధుసూదన్ ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా డిఇఓ కె రాము మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ప్రారంభించి గ్రామంలో అర్హులైన 62 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు, 212 మందికి ఇందిరమ్మ ఇళ్లు 572 మందికి 38 లక్షల 58 వేల రూపాయల రైతు భరోసా 46 మందికి 2 లక్షల76 వేల రూపాయల రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లా డుతూ ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని గతం లో ఉన్న బి.ఆర్. ఎస్ ప్రభుత్వ పాలకులు 10 సంవత్సరాల లో పేదవారికి రేషన్ కార్డులు ఇంది రమ్మ ఇళ్లను పంపిణీ చేయలేదని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను వర్తింపజేస్తామని పశిగామ వద్ద ఒక అత్యాధునిక సదుపాయాలతో ఒక ట్రామా సెంటర్ను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఈ సంధర్భంగా తెలిపారు ఈ కార్య క్రమంలో మండల తహసిల్దార్ కడార్ల రవికాంత్ వ్యవసాయ అధికారి కమాల్ల మహేష్ ఎంఈఓ గుండేటి రామచంద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ కు సామాగ్రిని విరాళంగా అందచేత..

మల్లాపూర్ జనవరి 26 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో రిపబ్లిక్ డే పురస్కరించుకొని మోడల్ స్కూల్ లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అల్లాడి శ్రీనివాస్ అనే ఒక సాఫ్ట్ వేర్ సీఈవో పాఠశాలకు రూ. 2.3 లక్షల సామాగ్రిని విరాళంగా అందించడం జరిగింది. ఇందులో విద్యార్థులు స్టడీ అవర్స్ లో కూర్చునేందుకు గాను కుర్చీలు మరియు పాఠశాలకు లక్ష రూపాయల విలువ గల సౌండ్ సిస్టం ని విరాళంగా అందజేసి రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని పాఠశాలకు అతిథిగా విచ్చేసి ఈ విరాళాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భూమేష్ మాట్లాడుతూ ఈ విరాళం స్కూలు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని విరాళం అందించినందుకు పారిశ్రామిక వేత్త కు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్యాంప్ ఆఫీస్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జనవరి 26 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్ లో జాతీయ పతాకని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయంలో సముదాయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ,అదనపు కలెక్టర్లు బి, ఎస్ లత, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హన్మంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు- వెయ్యి గొంతులు

### - కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మల్లాపూర్ జనవరి 26 ( ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని ఓబులాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ కుల సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ తెలపడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరియు అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ క్యాస్ట్ గా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ క్యాస్ట్ లో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు, న్యాయవాది ఎర్ర రమేష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మొర్తాడ్ రాజశేఖర్, ఓబులాపూర్ కుల సంఘం పెద్ద మనుషులు కోరుట్ల రమేష్, బిడుదుల అంజి, గుడిసె రవి, కోరుట్ల భాను ప్రకాష్, కోరుట్ల రాకేష్, బద్దెన రాజం ,బద్దెన చిన్న సాయన్న, కోరుట్ల పోచయ్యలు పాల్గొన్నారు.

## 76 వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గొల్లపెల్లి జనవరి 26ప్రజాకలం ప్రతినిధి : మండలంలో 76 వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు ఏం ఆర్ ఓ. ఏం పి డి ఓ .కార్యాలలో గ్రామ పంచాయతీ ఆఫీసుల పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సీహెచ్ సతీష్ , ఎం ఆర్ ఓ వరందన్ ,ఎంపీడీఓ రాంరెడ్డి వివిధ అధికారులు రాజకీయ నాయకులు జాతీయ పతకావిష్కరణ చేశారు



## ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 26 (ప్రజా కలం) పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆసుపత్రి చైర్మన్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఈ వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

**మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు**

మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో 26 జనవరి జెండా పండుగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ టీ మోహన్, అధికారులకు, పారిశుద్ధ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజే శారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుజాత సత్యనా రాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కౌన్సిలర్లు కార్యాలయ ఉన్నత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్**

మెట్ పల్లి చావిడి వద్ద 26 జనవరి జెండా పండుగ సందర్భంగా ఆదివారం మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ టీ మోహన్, కౌన్సిలర్లు, కార్యాలయ ఉన్నత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోని బాలయ్య, మాజీ సర్పంచ్ బుక్య రాజు నాయక్, 11వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు ఏషల రాజశేఖర్ రెడ్డి, బత్తుల శివ, ఎర్రోల్ల రాకేష్ యాదవ్, పుడుకరపు ఈశ్వర్ రెడ్డి, లాక గంగారెడ్డి, బాజిరెడ్డి, గంగారం, బద్దం రాజారెడ్డి, ఖమ్మం నాగరాజు, కాంగ్రెస్ యువ నాయకులు కత్తుల పవన్, బాలయ్య పాల్గొన్నారు.

**ఏబివిపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎబివిపి నాయకులు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మంగళ్లపల్లి మారుతి, జతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతను ఆలపించారు. డా. బిఆర్.అం బేద్కర్ ను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభురాజ్ నిఖిలేష్, పూర్వ నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, పూర్వ సంయుక్త కార్యదర్శి నాగుల అభివెంకట్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**మార్కండేయ ఆలయంలో గణతంత్ర దినోత్సవం**

పట్టణంలోని పద్మశాలి ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయ దేవాలయ పునర్నిర్మాణ స్థలంలో ఆదివారం పట్టణ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం 76 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు**

వెల్లుల్ల లోని సాధన యూ పి ఎస్ స్కూల్ లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. మానస రెడ్డి, ఇంచార్జి ఎం ఎ. పర్వేజ్, విద్యార్థిని విద్యార్థులు ఉ పాధ్యాపకులు పాల్గొన్నారు.

**ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని కోరుట్ల నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు బర్ల సాయన్న, జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బౌద్ధ దమ్మ బిక్షులు బంతి సత్య బోధి తెలంగాణ, బుద్ధ రతన్ బీహార్ పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘ సభ్యులు మేకల హన్మండ్లు,బాల్క శంకర్, బోడే లక్ష్మణ్, గోరుమంతుల సురేందర్, సామెల్, శ్రీనివాస్, నాగరాజ్, చంద్రయ్య, ప్రదీప్, అరవింద్, ఆశాలు, నీలకంఠం, వినోద్, జెసి సభ్యులు పాల్గొన్నారు.

**మేడిపల్లి మాల సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

మెట్ పల్లి మండలం లో మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలోని మాల సంఘం ఆధ్వర్యంలో 76 వ గణంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాల సంఘ భవనంలో జెండా ఆవిష్కరణ చేసి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో మాల సంఘం అధ్యక్షులు పింజరి రమేష్, పింజరి హరీశ్, పింజరి శివకుమార్,బొబ్బిలి రాజు కుమార్, పింజరి రఘు,మారు శేఖర్ రెడ్డి, సురకంటి లింగ రెడ్డి, అంతే రంజిత్,పాఠశాల ఉపధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

**పెన్నులు.. పుస్తకాలు పంపిణీ**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ సెల్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు యూత్ దోమకొండ రమేశ్, ఆర్మూర్ రంజిత్, కోటా నరేశ్, శ్రీనాథ్, శేఖర్, భరత్ తదితరులు పాల్గొన్నారు







## ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి,జనవరి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని,దానికి కారణం భారత రాజ్యాంగమేనని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్లు,జిల్లా ఉన్నత అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్,ప్రభుత్వ ఆసుపత్రి,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో,చీకురాయి కూడలి,కమాన్ చౌరస్తా,రిక్రియేషన్ క్లబ్,లారీ అసోసిషియన్,నాయి బ్రాహ్మణ సంఘం,20వ వార్డులో కాలువ కట్ట సమీపంలో,పట్టణంలోని పలు కూడలిలలో ఆదివారం ఎమ్మెల్యే విజయరమణా రావు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతం పిల్లలకు పుస్తకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిన రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ఇలాంటి ప్రజాస్వామిక దేశంలో ఉన్న పౌరులందరూ దేశ ఔన్నత్యం, స్వాతంత్ర దినోత్సవ చరిత్రను భావితరాలకు ఎప్పటికీ బోధిస్తూ స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గ,జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు,జిల్లా ఉన్నత అధికారులు,పోలీసు యంత్రాంగం,పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్,తూముల సుభాష్,రవి,మస్రత్,బొడ్డుపల్లి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్లు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి 26: బుగ్గారం మండలం లోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యా సంస్థల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. విద్యార్థులకు జెండా పండగ సందర్బంగా నిర్వహించిన అట పోటిలల్లో బహుమతులను అందించారు. మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ,రైతువేదిక, పశువుల ధవాఖాన, కాంగ్రేస్ పార్టీ అద్వర్యం లో, మహిళలు సంఘాల సమైక్య భవనం, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు..

## పాఠశాల లో బహుమతులు ప్రధానం చేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు

ఎండపల్లి, జనవరి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట ప్రభుత్వ పాఠశాల లో మార్కెట్



కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి గ్రామ కార్యదర్శి గోమాతి ఆధ్వర్యంలో పోలోజు శ్రీనివాస్-లావణ్య ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గోమాతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి గూడెపు శ్రీనివాస్ గోరంట్ల తిరుపతి సముద్రాల యాదలక్ష్మి సిహెచ్ శైలజ శ్రీనివాస్ డి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి,జనవరి 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 27 ఉదయం 6 గంటల నుండి 31ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలు చూపుతూ బలవంతంగా సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు.

# పోలీస్ కమిషనరేట్ లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్
- నిబద్దతతో, ధైర్యంగా క్రమశిక్షణతో సమర్థవంతంగా పని చేయాలి
- కమిషనరేట్ ఆవరణలో జమ్మి చెట్టు నాటిన సిపి



గోదావరిఖని, జనవరి 26: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన జెండాను ఆదివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మన రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛ స్వాతంత్రాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రతి భారతీయుడి హృదయాల్లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన దినం అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిపెద్ద భారత రాజ్యాంగం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సౌభ్రాతృత్వం, దేశభక్తి ఆకాంక్షలను, న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాలకు సజీవ నిదర్శనం. కులమత లింగ బేధాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు అవకాశాలు ఉండేలాగా సమాజాన్ని నిర్దేశించిన రోజు అని పేర్కొన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగఫలం , ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించింది ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమన మనం చూస్తున్నాం అన్నారు. భారతదేశంలోని ఐక్యమత్యం మన దేశానికి బలమని భారతదేశంలోని సంస్కృతులు, భాషలు, సాంప్రదాయాలు, వస్త్రధారణ మనందరికీ గర్వకారణం అన్నారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరేలా చేయడం మన అందరి సమిష్టి బాధ్యత భారతదేశాన్ని అతి ముఖ్యమైన దేశంగా నిర్మించేందుకు కృషి చేద్దాం మన స్వేచ్ఛతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరుల సమకూర్చడానికి కృషి చేయాలి. అంతర్జాతీయ సమాజంలో బాధ్యతమైన పౌరునిగా భారతదేశ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధిని ప్రోత్సహించడంలో ముందు ఉండాలి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మన సరిహద్దులను కాపాడే సైనికులకు, అన్నం పెట్టే రైతులకు, సాంకేతికంగా ముందుకు నడిపిస్తున్న శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ చిలుకూరి వెంకరేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు, వివిధ ఇన్స్పెక్టర్ లు, ఏఓ శ్రీనివాస్ , సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ, ఆర్ ఎస్ఐ లు, వివిధ వింగ్స్ సిబ్బంది, సీపీఓ సిబ్బంది, సిఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులకు ప్రత్యేక అభినందనలు

- అదనపు కలెక్టర్ డి.వేణు - సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న అదనపు కలెక్టర్.



పెద్దపల్లి,జనవరి26:(ప్రజాకలం ప్రతినిధి)సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని,ఈ ప్రదర్శనల కోసం కృషి చేసిన ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సాంస్కృతిక సారధి కళాకారుల సైతం జైసభక్తి గేయాలను పాడే వీక్షకులలో ఉత్సాహం నింపారని అదనపు కలెక్టర్ అభినందించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల,గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పెద్దకాల్వల నోబల్ స్కూల్ విద్యార్థినులు దేశ భక్తి గేయాల మీద చేసిన ప్రదర్శనలు వీక్షకులను కట్టి పడేసాయి. హమ్ ఇండియా వాలే గేయం పై పెద్దపల్లి మహాత్మా జ్యోతి భా పూలె గురుకుల విద్యార్థినులు,రంగీలా గేయం పై పెద్దపల్లి గీతాంజలి పాఠశాల విద్యార్థినులు,ఇదే మన భారతం గేయం పై పెద్దపల్లి గాయత్రి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆసాంతం దేశ భక్తి గేయాలను పాడుతూ వీక్షకుల లో ఎప్పటికప్పుడు జోష్ నింపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు,సాంస్కృతిక సారధి కళాకారులకు అదనప కలెక్టర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ,కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద కూడలి వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో



ఎండపల్లి, జనవరి 26 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద కూడలి వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులుగా అనే కాకుండా సామాజికవేత్తగా అరోగ్య శ్రీ పథకానికి బీజం వేసిన నాయకుడిగా వికలాంగులు వితంతు పెన్షన్ల సాధనలో కీలకపాత్ర పోషించిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ గౌరవం దక్కడం పై హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి వడ్కాపురం అశోక్ బిజెపి మండల అధ్యక్షుడు రావు హనుమంత రావు యువజన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజుల విజయ్ ఎం ఎస్ పి మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ చెల్పూరి మహేష్ మేకల సంతోష్ ఓరుగంటి నాగేష్ చుంచు అనిల్ కుమార్ వడ్కాపు రం రవి చొప్పదండి సతీష్ ఆరెల్లి అనిల్ చొప్పదండి భూమయ్య తిరుమల మొండయ్య బోయిని భూమేష్ అరికిల్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి తెలిపారు.

## పాఠశాల పిల్లలకు పరీక్ష అట్టల పంపిణీ



కాల్వశ్రీరాంపూర్,జనవరి26:(ప్రజాకలం ప్రతినిధి)మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాలను అందంగా తయారు చేశారు. ఉదయాన్నే పాఠశాల పిల్లలు,ఉపాధ్యాయులు కలిసి గ్రామ వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి',డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమర్ హై'అంటూ నినాదాలు చేశారు. భారతమాత,తెలంగాణ తల్లి,ఝాన్సీ లక్ష్మీబాయి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మత సమానత్వాన్ని ప్రతిబింబించే విధంగా పిల్లలు వేసిన హిందూ,ముస్లిం,క్రిస్టియన్ వేషధారణలు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఊషన్నపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ యజమాని ముస్కె కుమారస్వామి,ధర్మా క్రాప్ గార్డ్ కంపెనీ ప్రతినిధి నరేష్రెడ్డి ఆధ్వర్యంలో ఉషన్నపల్లి పాఠశాలలోని 45 మంది బాలబాలికలకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఊషన్నపల్లి పాఠశాలను ఎంపిక చేసి, వారికి పరీక్ష అట్టలను పంపిణీ చేసినట్లు శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపు యజమాని ముస్కె కుమారస్వామి,ధర్మాజ్ క్రాఫ్ గార్డ్ కంపెనీ ప్రతినిధి నరేష్ రెడ్డిలు తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు రూ.2 వేల విలువైన బహుమతులను మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కదురు మానస,సతీష్ రెడ్డిలు పంపించగా,వాటిని ఉపాధ్యాయులు పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లు మాట్లాడుతూ పిల్లలకు పరీక్ష అట్టలు పంపిణీ చేసిన ముస్కె కుమారస్వామి,ధర్మాజ్ క్రాప్ గార్డ్ కంపెనీ ప్రతినిధి నరేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కదులు మానస సతీష్ రెడ్డి,బోర్ బావి మోటార్ పైపుల కోసం ఆర్థిక సహకారం అందించిన పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు,ప్రత్యేకంగా కొమ్ము నరేష్ ముష్కు మధుకర్,తదితరులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. హెచ్ఎం ఈర్ల సమ్మయ్య,చైర్పర్సన్ స్వరూప,టీచర్లు అమృత సురేష్ కుమార్,శ్రీవాణి ,స్రవంతి,పిల్లలు,తల్లిదండ్రులు,పలువురు పాల్గొన్నారు.

## సన్ షైన్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు




కాల్వశ్రీరాంపూర్,జనవరి26:(ప్రజా కలం ప్రతినిధి)మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల సన్షైన్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సయ్యద్ నసీర్,ఆరెల్లి సుజాత రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ జాతీయ జెండాను ఆవిష్కరించి,విద్యార్థులకు దేశభక్తి గురించి సందేశం అందించారు. గణతంత్ర దినోత్సవం అనేది మన రాజ్యాంగానికి గల గౌరవానికి సంకేతం. మన సమాజాన్ని ముందుకు నడిపించే నైతిక విలువలను యువతలో పెంపొందించాలి''అని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వక్తలు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి,భారత రాజ్యాంగానికి గల గౌరవాన్ని ఎత్తి చూపారు. భారతీయులందరూ కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని కోరుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఆట పోటీలలో గెలుపు పొందిన విద్యార్థులను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశసేవ భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో నిహారిక,నరేష్ మమత,అంజుం,జెస్సి,ఉపాధ్యాయుల,తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి26 : ప్రతి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని బిర్సాని గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొని నాలుగు పథకాలను అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి,గ్రామంలో అర్హులైన 154 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,88 మందికి ఇందిరమ్మ ఇళ్లు,379 మందికి 45 లక్షల 48 వేల రూపాయల రైతు భరోసా,33 మందికి రైతు ఆత్మీయ భరోసాకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ , తాసిల్దార్ మాజిద్, ఎంపీడీవో అఫ్జల్ మియా, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

